## ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన కౌన్సిలర్లు

ములుగు, మార్చి 11(ప్రజాదర్బార్):ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు గా నూతనంగా ఎన్నికైన తర్వాత బుధవారం మొదటి సారి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహిళా కౌన్సిలర్లు అందరిని అభినందించి సమస్యల సాధనలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి గండ్రకోట వాణి కుమార్, బై కానీ సునీత ఓదెలు, రేసోజు పద్మ వేణుగోపాల చారి, బై కానీ అనూష సాగర్, కోయిల లక్ష్మి లు ఇందులో పాల్గొన్నారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

గురువారం,మార్చి,12,2026

పేజీలు : 8


# రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటించాలి..!

## సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలి

### -ఈనెల 22న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం: మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మార్చి 11 ప్రజాదర్బార్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రీకీకరణ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు, 2 స్ట్రాబెలర్స్( గడ్డిని కట్టకట్టే యంత్రాలు) వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 22వ తేదీన నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్



ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్





యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 11 : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని హాజరు రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది. ఆసుపత్రిలో ఎంతమంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. ఆస్పత్రిలో ఏమైనా వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజు ఓపికి ఎంతమంది పేషెంట్ వస్తున్నారని వాళ్ళకి ఏమైనా టెస్టులు అవసరమైతే అక్కడ ల్యాబ్లో చేస్తున్నారా, బయటకు పంపిస్తున్నారా అని తెలుసుకున్నారు. రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా, పేషంట్లకి ఏ మందులు ఇస్తున్నారు. మందుల స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని రిజిస్టర్ను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ను తరిమికొడదాం:

వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి11మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలను కూడా నాశనం చేసే ప్రమాదం ఉందని విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం ఉర్సుగుట్ట నందు గల తాళ్ల పద్మావతి హై స్కూల్ లో వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన, మాదకద్రవ్యాల నిరోధానికి ఏర్పాటు చేసిన పాఠశాలల ప్రహరీ క్లబ్ ఉపాధ్యాయులు, విద్యార్థుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముం దుగాప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ బరుపాటి గోపి చే శిక్షణార్థులకు ప్రేరణాత్మక సెషన్స్ నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల వచ్చే తాత్కాలిక ఆనందం కంటే జీవితంలో కష్టపడి సాధించే విజయానందం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువులో పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చెడు అలవాట్లు ఉన్న వ్యక్తుల నుంచి ఎంత దూరంగా ఉంటే, జీవితం అంత మంచిగా ఉంటుందని తెలిపారు.

# త్వరలో రోడ్డు పనులు ప్రారంభం

## యాచారం నుండి నంది వనపర్తి రోడ్డును పరిశీలించిన ఆర్ & బి అధికారులు

## 100 మీటర్ల వరకు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం. తీరనున్న వాహనదారుల కష్టాలు

ప్రజాదర్బార్, యాచారం, మార్చి 11: యాచారం నుండి నంది వనపర్తి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డు నుండి ప్రయాణించాలంటే వాహనదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న పరిస్థితి మనందరికీ తెలిసిందే. యాచారం నుండి నంది వనపర్తి గ్రామానికి వెళ్లే రోడ్డు ఎండాకాలంలో దుమ్ముధులితో, వానాకా లంలో బురదతో నిండుకు పోతూ ఉంటుంది. దీనితో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలం టే వాహనదారుల కష్టాలు అంతా ఇంతా కావు. బుధవారం రోజు ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డును పరిశీలించి త్వరలోనే రోడ్డు నిర్మాణ పనుల ను చేపడతామని హామీ ఇచ్చారు. గత కొన్ని ఏళ్ల తర్వాత అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా 100 మీటర్ల పొడవుతో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని అనుకుంటే ఆ ప్రాంతంలో ఉంటున్న కొంతమంది రోడ్డు పనులు చేయడానికి వీలులేదని, పనులు చేయాలి అంటే రోడ్డును పెద్దగా వేయాల్సిందేనని లేకపోతే రోడ్డు పనులు చేపట్టాల్సిన పనిలేదని కొంతమంది గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. సాగర్ రహదారికి అనుకుని 100 మీటర్ల పొడవు వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడితే వాహనదారుల కష్టాలు కొంతమేరకైన తీరుతాయి. రోడ్డు నిర్మాణ పను లు పూర్తి నాణ్యతతో చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్‌బి అధికారి ఈ.ఈ రమేష్, ఏఈ వినోద్, గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం, వార్డు సభ్యులు, ఆ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బస్సు లేక విద్యార్థులు అవస్థలు బస్సు సౌకర్యం కల్పించండి



మద్దూర్:మండల్ మార్చి 11 (ప్రజా దర్బార్) మద్దూరు: మండలం ఖాజీపూర్ గ్రామం నుండి మద్దూరు ప్రభుత్వ పాఠశాలకు రోజు విద్యార్థులు నడుచుకుంటూ వెళ్తారు, ఖాజీపూర్ గ్రామ విద్యార్థులకు రవాణా కష్టాలు తప్పడం లేదు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు రోజు నాలుగు కిలోమీటర్ల మేరకు కాలినడక న పాఠశాలకు వెళ్తున్నారు ఆటో చార్జీలు అధికంగా ఉండడంతో పేద విద్యార్థులు నడవక తప్పడం లేదు విద్యాభ్యాసానికి, ఆటంకం కలుగుతోందని, ఆర్టీసీ అధికారులు స్పందించి, తమ గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## తిరుమలగిరిలో కొనసాగుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ప్రజా దర్బార్ తిరుమలగిరి మార్చి 11 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రాల్లో ని 7 వ వార్డు మరియు 8వ వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు వార్డులలో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి తెలియజేశారు ఈరోజు మురికి కాలువలు శుభ్రం చేయటం, పిచ్చి మొక్కలను తొలగించటం,స్వీపింగ్ చేయటం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలుక వెన్నెల మున్సిపాలిటీ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్

మెట్పల్లి రూరల్ మార్చ్ 11 (ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాకర్లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందించారు. అనంతరం ఈ మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని మెగా హెల్త్ క్యాంపు నిర్వహణను విజయవంతం చేసినందుకు వారిని అభినందించా రు. పలువురు నాయకులు కృష్ణారావును శాలువాతో సత్కరించారు. ఇందులో పట్టణ ప్రభుత్వ డా అమరేశ్వర్, మెడికల్ ఆఫీసర్ ఆంజిత్ రెడ్డి,డా బిజ్జరాపు శ్రీనివాస్, సర్పంచ్ పుల్ల సాయి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇల్లేందుల రాజు,నాయకులు పాలేపు నీల, అల్లూరి మహేందర్ రెడ్డి అజార్,పుప్పాల గంగాధర్, భూమేష్, జెడ్డి రవి, కంబ సురేష్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్ల పరిశుభ్రం

చేవెళ్ల,మార్చి 10(ప్రజాదర్బార్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రావులపల్లి గ్రామంలో మంగళవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులను శుభ్రపరిచారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఉపసర్పంచ్ అనూష అంజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లింగం,వార్డు సభ్యులు కుమ్మరి గోపాల్, కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, గోటూరి మల్లేశ్వరి హనుమంత,పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్,మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి,మాజీ వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ,బుడ్డనోళ్ల కుమార్,గజ్జల యాదయ్య, గ్రామ పెద్దలు,యువకులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## దేశంలోనే తొలి నెట్ జీరో జిప్సమ్ సీలింగ్ టైల్స్ ప్లాంట్ ప్రారంభం

హైదరాబాద్, మార్చి 11 (ప్రజా దర్బార్) : 'మేక్ ఇన్ ఇండియా'కు మద్దతుగా లైట్ అండ్ సస్టైనబుల్ కన్స్ట్రక్షన్ పరిష్కారాల్లో అగ్రగామి సంస్థ సెయింట్–గోబైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్–జిప్రోక్ బిజినెస్ సంస్థ విశాఖపట్నంలో దేశంలోనే తొలి నియర్–నెట్ జీరో జిప్సమ్ సీలింగ్ టైల్స్ తయారీ ప్లాంటును ప్రారంభించినట్లు సెయింట్–గోబైన్ జిప్రోక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ కోల్టే బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ వాణిజ్య, సంస్థాగత విభాగాలలో మారుతున్న అవసరాలను తీర్చడం తమ లక్ష్యం అన్నారు.

## ఊరెల్ల పాఠశాలకు రోటరీ క్లబ్ నుండి కంప్యూటర్లు, క్రీడా సామగ్రి పంపిణీ




చేవెళ్ల, మార్చి 10(ప్రజాదర్బార్ ): రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ సభ్యులు ఊరెల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఫర్నిచర్, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు మరియు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు కళ్యాణ్ పంగులూరి, కార్యదర్శి లక్ష్మి విసిరెడ్డి, సభ్యులు బాలకోటి సర్, చక్రవర్తి సర్ పాల్గొన్నారు. పాఠశాలకు అవసరమైన అన్ని సామగ్రిని వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. యాదగిరి, సిబ్బంది కె. శేఖర్, ఎస్. వెంకటేశం, పి. ప్రవీణ్, పి. సునీత తదితరులు, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

చౌటుప్పల్ మార్చ్ 11 (ప్రజా దర్బార్ )చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించి పదవి బాధ్యతలు స్వీకరించినందు మోగుదాల పావని రమేష్ గౌడ్ గారిని చౌటుప్పల్ మండల ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడుగు రమేష్ గౌడ్ . జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటంరాజు గౌడ్ . చౌటుప్పల్ మండల అధ్యక్షులు తోర్పు నూరి సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి . సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘువేంద్ర గౌడ్ . చింతల గణేష్, భారత మధు. బొడిగె ప్రభాకర్ గౌడ్ . కత్తుల రవి . కందగట్ల కృష్ణ, మెట్టు రామచం ద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు. సంఘం తరపున మోగుదాల పావని రమేష్ గౌడ్ గారికి అభినందనలు తెలుపుతూ, ప్రజలకు మరింత సేవ చేయాలని చౌటుప్పల్ మండలం ఫోటో ఒ వీడియో గ్రాఫర్ సంఘం సభ్యులు ఆకాంక్షించారు.



# విద్యార్థి దశలోనే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి -

## -గద్వాల మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 11 (ప్రజా దర్బార్): గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పా ఠ శాల నందు యాన్యువల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ పాల్గొని సరస్వతి చిత్రపటాన్నికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సంద ర్భంగా చైర్ పర్సన్ జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాల ని,గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వీడ్కోలు పలు కుతూ యాన్యువల్ డే నిర్వహించుకోవడం సంతోషం కరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేదవతి వెంకటేశ్వర రెడ్డి, వార్డు సీనియర్ నాయకులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు విష్ణు,ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.





# వెల్దండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## సిసి రోడ్ పనులు ప్రారంభంసర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ మర్చి 11( ప్రజాదర్బార్ ) మండల కేంద్రంలో 3వ వార్డు లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.5 లక్షల వ్యయంతో బుధవారం సిసి రోడ్ పనులను సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్, పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు సిసి రోడ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు పూర్తయితే రాకపోకలు సులభమవుతాయని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు





మరియు సంబంధిత అధికారులు ఉన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్,ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ ముదిరాజ్, వార్డ్ మెంబర్లు ముదిగొండ కవిత రమేష్, గోసుల కొండయ్య, పిల్లి దేవేందర్, రేవెల్లి మానస రాజు, బాదేపల్లి రమేష్, సిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తమ చారి,రంగనాథం మల్లీశ్వరి, గోపి రెడ్డి రాఘువరెడ్డి కొయ్యల పుల్లయ్య,ఎండి అమీదు, శంకర్, జోగు రవికుమార్, రాజు, మట్ట మల్లేష్ గౌడ్, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ తో 'డేర్ టు డ్రీమ్' నిర్వహించిన షీ అండ్ వీ వుమెన్

హైదరాబాద్, మార్చి 11 (ప్రజా దర్బార్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలు, సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు షీ అండ్ వీ-వుమెన్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ఫౌండేషన్, అమెజాన్ ఇండియా కలిసి 'డేర్ టు డ్రీమ్' పేరిట కార్యక్రమం నిర్వహించినట్లు షీ అండ్ వీ వ్యవస్థాపకురాలు డైరెక్టర్ డా.కృతి పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెజాన్ ఇండియాలో ఏఎంఆజ్ఎల్ ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ సలీం రఫిక్ మెమన్ తో కలిసి ఆమె మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు భారతదేశంలోని 'వికసిత భారత్ 2047' దిశలో అమెజాన్ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. మహిళలు ధైర్యంగా కలలు కంటే స్థిరమైన జీవనోపాధి మార్గాలు ఎలా ఏర్పరుచుకోవచ్చో ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ మహిళలు తమ అనుభవాలతో వివరించినట్లు తెలిపారు. ఈ వేడుకకు మహిళా పారిశ్రామికవేత్తలు, సమాజ నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరైనట్లు చెప్పారు.



## డయాబెటిస్ టైప్--1 రోగులకు
# ఇన్సులిన్ ఉచితంగా అందించాలి

మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 11 :- డయాబెటిస్ టైప్--1 వ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం ప్రతి నెల అవసరమైన ఇన్సులిన్‌ను ఉచితంగా సమకూర్చి, వారికి ప్రత్యేక పింఛన్ సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ డిమాండ్ చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ కి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డయాబెటిస్ టైప్--1 వ్యాధితో బాధపడుతున్న రోగులు జీవితాంతం ఇన్సులిన్‌పై ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఒక రోగి ప్రతి నెల ఇన్సులిన్ ఇతర మందుల కోసం సుమారు రూ.10,000 నుండి రూ.15,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఈ భారాన్ని పేద మధ్యతరగతి కుటుంబాలు భరించడం చాలా కష్టంగా మారిందని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి డయాబెటిస్ టైప్--1 రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రతి నెల అవసరమైన ఇన్సులిన్‌ను ఉచితంగా అందించడంతో పాటు, దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడుతున్న పేద రోగులకు ప్రత్యేక పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు



## బిట్స్ హైస్కూల్లో ఫైర్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన



ములుగు,మార్చి 11(ప్రజాదర్బార్):ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్ హైస్కూల్లో జిల్లా ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర అగ్నిమాపక డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందంతో ఫైర్ సేఫ్టీ పై విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .విద్యార్థులు అగ్ని ప్రమాద సమయంలో ఎలా వ్యవహరించాలో మాక్ డ్రిల్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ సందర్భంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు చెరువులు, కుంటల్లో ఈతకు వెళ్లి ప్రమాదాల.భారిన పడవద్దని, ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకైనపుడు,అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యురాలు గిరిగాని కవిత మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినపుడు తెలివిగా ప్రమాదాలను నివారించాలని అన్నారు. ఫైర్ స్టేషన్ బృందం వారికి పి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన
# చర్యలు: జిన్నారం తహసీల్దార్ దేవదాస్

జిన్నారం, మార్చి 11 (ప్రజాదర్బార్):ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిన్నారం తహసీల్దార్ దేవదాస్ హెచ్చరించారు. బుధవారం జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 181లో ప్రభుత్వ భూమిపై నిర్మించబడిన అక్రమ గృహాలను అధికారుల సమక్షంలో కూల్చివేశారు. ఈ కూల్చివేత కార్యక్రమాన్ని జిన్నారం తహసీల్దార్ దేవదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అక్రమ నిర్మాణాలపై ముందుగా గుర్తింపు చేసి నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన గృహాలను జేసీబీ యంత్రాల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దేవదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని వ్యక్తిగత అవసరాల కోసం ఆక్రమించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వాటిని వెంటనే తొలగించడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు.అక్రమ నిర్మాణాల తొలగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం గిర్దావర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్ మండలంలో ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రగతి ప్రణాళిక

ఆమనగల్ ప్రతినిధి మార్చి 11 ప్రజా దర్బార్. ఆమ నగల్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామ ప్రాంతాల్లో చేసే కార్యక్రమంలో ఏ కార్యక్రమాలు చేస్తున్నారు ఎవరికి తెలియడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు ఏ గ్రామంలో ఏ అంశాల మీద పర్యవేక్షణ చేస్తున్నారు కార్యక్రమాలు మాత్రపు నిర్ణయాలు సంబంధిత అధికారులు ప్రభుత్వ కార్యాలయంలో ఎవరు లేకపోవ డం గ్రామాల్లో ఏ కార్యక్రమాలు చేయకపోవడం ప్రజలు 99 రోజులు ప్రభుత్వం అనుకున్న రీతిలో పనులు చేయడం లేదని గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్ర మా లు వివిధ శాఖల పనుల విధానం ఏ కార్యక్రమం చేస్తున్నారు సంబంధిత ఆయా శాఖ అధికారులు నామమాత్ర విధులు నిర్వహిస్తూ చేస్తున్నా రని ప్రజలు ఆరోపిస్తున్నారు అనుకున్న ప్రకారం ప్రభుత్వ నిర్ణయాలు సంబంధిత అధికారులు చేయకపోవడం వలన ప్రభు త్వాలు ప్రజలకు అసమర్థతగా పేరు నిర్వహిం చడం గ్రామాల్లో కార్యక్రమా లు చేస్తున్నారు సమ్మంధాధికా రిగాను ప్రజా ప్రతినిధు లుగానే మత్తు కైనా గ్రామాల్లో కనిపించడం లేదప్రజ లు.ఆరోపిస్తున్నారు



## సాయి కృష్ణ నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- నాచారం, మార్చి 11(ప్రజాదర్బార్) ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయి కృష్ణ నగర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. స్థానికులు రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి పలు అభివృద్ధి సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బాల కృష్ణ, పార్టీ నాయకులు స్థానిక నాయకులు, కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పెద్దూర్ఎద్దుగుట్టపై మల్లన్న స్వామికి పట్నాలు

## కొండూరు రవీందర్ రావు, కల్లూరి రాజు హాజరు

సిరిసిల్ల టౌన్, మార్చి 11, ప్రజాదర్బార్ : సిరిసిల్ల పట్టణంలోని బోనాల పెద్దూర్ ఎద్దుగుట్టపై ఉన్న శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో బుధవారం సంప్రదాయబద్ధంగా పట్నాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్నాల కార్యక్రమంలో కొండూరు రవీందర్ రావు, సిరిసిల్ల 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు



కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు మల్లన్న స్వామి కృపతో ప్రజలకు సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. ఆలయ పరిసరాల్లో భక్తులతో రద్దీ నెలకొని పండుగ వాతావరణం కనిపించింది

# సిమ్మయ్య సాగర్ మరణం బాధాకరం

### కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్

### కాశగోని వెంకటయ్య-అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు

చింతపల్లి, మార్చి 11 (ప్రజాదర్బార్):చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామానికి చెందిన సిమ్మయ్య సాగర్ మరణం చాలా బాధాకరమని గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో సర్పంచ్ కాశగోని వెంకటయ్య పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు. సిమ్మయ్య సాగర్ ఆత్మకు శాంతి



చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే ధైర్యం కలగాలని ప్రార్థించారు.గ్రామ ప్రజలు, బంధువులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని మృతుడికి కన్నీటి నివాళులు అర్పించారు.

# ఆదివాసీల ఆత్మగౌరవ శిఖరం 'డాక్టర్ పీర్ల కృష్ణబాబు' – విద్య, సేవారంగాల్లో అరుదైన గుర్తింపు

ములుగు/వాజేడు,మార్చి 11(ప్రజాదర్బార్): ఒక సామాన్య రైతు బిడ్డ, మారుమూల గ్రామం నుండి ప్రస్థానాన్ని ప్రారంభించి, నేడు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొంది యావత్ ఆదివాసీ సమాజం గర్వపడేలా చేశారు పీర్ల కృష్ణబాబు. విద్యను ఆయుధంగా మలుచుకుని, సామాజిక సేవను ఊపిరిగా చేసుకున్న ఆయనకు ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా కృష్ణబాబు ఈ డాక్టరేట్‌ను అందుకున్నారు .అట్టడుగు నుండి అగ్రస్థానం వరకు ఒక స్ఫూర్తిదాయక ప్రస్థానం ములుగు జిల్లా, వాజేడు మండలంలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కృష్ణబాబు, పేదరికాన్ని జయించడానికి విద్యే సరైన మార్గమని నమ్మారు. కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి, వేలమంది విద్యార్థుల భవితకు బాటలు వేస్తూ 'విద్యా కుసుమం'గా పేరు తెచ్చుకున్నారు.

ఆయన ఎదిగిన తీరు నేటి యువతకు ఒక గొప్ప పాఠం.తెలంగాణ ఉద్యమంలో పోరాట యోధుడు కేవలం వృత్తికే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా కృష్ణబాబు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. సకల జనుల సమ్మె



సమయంలో ప్రజల హక్కుల కోసం వీరోచితంగా పోరాడి, ఒక సామాజిక ఉద్యమకారుడిగా తనదైన ముద్ర వేశారు.కరోనా వేళ కదిలే ప్రాణం.. కృష్ణబాబు మానవత్వం కరోనా కష్టకాలంలో లోకమంతా భయంతో వణికిపోతున్న వేళ, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కృష్ణబాబు సేవా రంగంలో దూసుకుపోయారు. 4000 మందికి పైగా పేద ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ– ప్రతి కుటుంబానికి 5 కేజీల బియ్యం, 5 కేజీల కూరగాయలు అందజేత– ఆకలితో అలమటించే అన్నార్థులకు అండగా నిలిచి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఆదివాసీ సమాజానికి గర్వకారణం మారుమూల ప్రాంతం నుండి వచ్చి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది డాక్టరేట్ సాధించడం ఆదివాసీల ఆత్మగౌరవానికి అరుదైన వన్నె తెచ్చింది. ఒక ఆదివాసీ బిడ్డగా పుట్టి, సమాజ సేవలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఆయన ప్రయాణం ఎందరికో ఆదర్శం.విద్య,సేవ ద్వారా మాత్రమే సమాజంలో మార్పు తీసుకురాగలమని నమ్మి, అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతున్న కృష్ణబాబు కి డాక్టరేట్ రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే మెరుగైన విద్యా బోధన:జిల్లా కలెక్టర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 11 (ప్రజా దర్బార్): గద్వాలలోని ప్రభుత్వ ఎంఏఎల్ డీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో అనేక కోర్సులు ఉన్నాయని, ఇక్కడ విద్యను అభ్యసించిన వేలాదిమంది మంచి స్థాయిలో స్థిరపడడం జరిగింద న్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యా ర్థులు దోస్త్ వెబ్ ఆప్షన్ లలో ఈ కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఎన్నుకోవాల్సిందిగా ఈ సందర్భం గా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు షేక్ కలందర్ భాష, అధ్యాపకులు చంద్రమోహన్, సంపత్ కుమార్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లి గ్రామ సమీపంలో ఉన్న మెగా గ్యాస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమం.

వికారాబాద్. మార్చి 10 ప్రజా దర్బార్. అత్యవసర పరిస్థితుల్లో విపత్తుల్లో సురక్షితంగా ఉండేది తెలిపేదే మాకు డ్రిల్ అని డిసిఐఓ, శ్రీమతి ఎన్ జి వైదేహి అన్నారు. బూరుగుపల్లి గ్రామ సమీపంలో గల మెగా గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైరన్ హెచ్చరిక భయాందోళన గురి కాకుండా వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలన్నారు. అలాగే సమీపంలోని అగ్నిమాపక సిబ్బందితో పోలీస్ సిబ్బందికి ఆసుపత్రి రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో డిసిఓ నితిన్ కుమార్ మోమిన్పేట సీఐ, జి,వెంకట్, దావూద్ విజయ్ కుమార్, ఆర్ఎస్ఐ రాఘువేంద్ర, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పూర్ణచంద్ర, వికారాబాద్ ఫైర్ ఆఫీసర్ ధనుంజయ స్వామి, పైప్లైన్ జిఎం సత్య, మెగా గ్యాస్ జయ తరుణ్ సాయి, వంశీకృష్ణ, మెగా గ్యాస్ ఇన్చార్జి సాయి కృష్ణ, ఇంజనీర్ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆశలకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

## బీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి11(ప్రజాదర్బార్) మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని బి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య తెలిపారు.తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం. (బి.ఆర్.టి.యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు. మంజుల కార్యదర్శి అనిత లు డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలను చెల్లించే వరకు విధులు బహిష్కరిస్తున్నామని తెలియజేశారు.బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్సీల ల్లో , అలాగే, ప్రతి జిల్లా డిఎం అండ్ ఎచ్ ఓ కు వినతి పత్రాలు ఇవ్వాలనే పిలుపులో భాగంగా, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎం - హెచ్ ఓ కార్యాలయ సూపరింటెండెంట్ లు, నర్సింలు, నస్రీన్ సుల్తానా,డి పి ఎచ్ ఎన్ దీపారాణి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18000 జీతం చెల్లిస్తామని, ప్రమాద బీమా పథకం వర్తింప జేస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి, అధికారం వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న, నేటికీ రూ .18000/- జీతాన్ని చెల్లించడం లేదని విమర్శించారు. జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని అడిగితే బడ్జెట్ లేదని నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారని విమర్శించారు. జీతాలు లేకుండా ఆశా కార్యకర్తలు వారి, వారి, కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ? పిల్లల ఫీజులు ఎలా? కడతారని ,ఇంటి అద్దెలు ఎలా? కడతారని, ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో ఆశా లకు జీతాలు పెంచి,వారిని గుర్తించి, సక్రమంగా నెల నెల జీతాలు ఇచ్చే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కార్మిక వర్గాన్ని, ఉద్యోగుల్ని, ఇచ్చిన మాట తప్పి ఘోరంగా మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గానికి, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. పి ఎచ్ సి లల్లో మెడికల్ ఆఫీసర్లు, మరియు నర్సులు, ఆశలపై వేధింపులు ఆపాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు చెల్లించే వరకు ఆశా వర్కర్లు విధులు నిర్వహించకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి, అనిత, జ్యోతి, బి.అనిత, అమృత, గంగమ్మ, అనసూయ, సునీత, వెంకటమ్మ, రంజిత, లక్ష్మీ, పాల్గొన్నారు.

# అండూర్ వార్డుల్లో 'వుమెన్ ఫర్ ట్రీ' కార్యక్రమం



జిన్నారం, మార్చి 11 (ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని అండూర్ గ్రామంలోని 13, 14 వార్డుల్లో బుధవారం 'వుమెన్ ఫర్ ట్రీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. అమృత్ పథకం కింద నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను చురుకుగా భాగస్వామ్యం చేయించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళకు ఒక మొక్కను బాధ్యతగా అప్పగిస్తూ, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. మొక్కలను నాటి వాటిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలని అధికారులు సూచించారు. అలాగే అండూర్ 13, 14 వార్డుల్లో నగర అభివృద్ధి ప్రణాళికపై స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి చర్చించి చేయాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్,మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక కౌన్సిలర్లు బేలి కృష్ణ,పావని పరమేశ్వర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం, నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు





**చింతలపాలెం ప్రజా దర్బార్సూర్యాపేట** జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో రైతులకు సహకార సంఘము నందు వ్యవసాయ అధికారులు ప్రకృతి వ్యవసాయం , నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో (కేవీకే) గడ్డిపల్లి శాస్త్రవేత్త ఆదర్శ్ పత్తి, మిరప, వరి పంటలలో సమగ్ర సస్య రక్షణ మరియు ప్రకృతి వ్యవసాయం గురించి వివరించటం జరిగింది. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసే క్రమములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నకిలీ విత్తనాలు వాటి యొక్క దుష్ప్రభావాలు గురించి వివరించటం జరిగింది. వాన కాలంలో రైతుల వద్ద నుంచి సేకరించినటువంటి మట్టి పరీక్షలు చేసిన కొందరు రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి శశాంక్, కేవీకే గడ్డిపల్లి కీటకశాస్త్ర శాస్త్రవేత్త ఆదర్శ్, విస్తరణ అధికారులు భవన్, భవాని మరియు రైతులు పాల్గొనటం జరిగింది.

# ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కౌన్సిలర్ డిమాండ్

అయిజ మార్చి 11 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అయిజ-గద్వాల్ రోడ్డు సర్వే నంబర్ 65 గల సీలింగ్ భూమిని అగ్ని మాపక ఫైర్ స్టేషన్కు కేటాయించాలని 4వ వార్డు కౌన్సిలర్ జ్యోతి డిమాండ్ చేశారు. అలాగే అయిజ పట్టణం చాలా పెద్దదని మరియు చుట్టు పక్కల ఉన్న గ్రామాలకు విపత్తు సంభవించినప్పుడు ముందస్తు అసౌకర్యం కలగకుండా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం వెంటనే ఈ ప్రభుత్వ భూమిని ఫైర్ స్టేషన్ కు ఏర్పాటు చేస్తే బాగుంటుం దని పట్టణ ప్రజలు అంటున్నారు.



# ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 11 : యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పటి నుండి ప్రారంభించారని, అక్కడ చేపట్టవలసిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్ల పనులను అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఆస్పత్రి నిర్మాణంలో వైద్య సిబ్బందికి విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. వైద్య కళాశాల పూర్తి అయితే జిల్లాల్లో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఇంజనీర్ విభాగం డి ఈ మరియు తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి



చౌటుప్పల్ మార్చ్ 11 (ప్రజా దర్బార్ )మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కల్పన కోసం ఉచితంగా టైలరింగ్ ఎంబ్రాయిడరీ లో శిక్షణ పొందిన మహిళలకు ఆమె చేతుల మీదుగా లయన్స్ క్లబ్ భవనంలో సర్టిఫికెట్లు బుధవారం పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మొగుదాల పావని మాట్లాడుతూ, మహిళలను మహిళల్లో అపారమైన శక్తిసామర్థ్యాలు దాగి ఉంటాయని తెలిపారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏది ఉండదని చెప్పారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ, కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు అందజేసిన సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకులలో రుణ సదుపాయం పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తమ సంస్థలో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు మరింత శిక్షణ ఉచితంగా అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస్ చారి, ట్రస్ట్ సెక్రెటరీ మోగుదాల రమేష్, సేవా సెక్రెటరీ అతహర్ పాష, ట్రెజరర్ సిలివేరు మంగయ్య, సభ్యులు ఉప్పు ఆంజనేయులు, నాంపల్లి రమేష్, కొసనం రామ్ రెడ్డి బత్తిని రఘు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక



ప్రజా దర్బార్/ తిరుమలగిరి మార్చి 11 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం అనంతారం మోడల్ స్కూల్ కు చెందిన జె భార్గవ్ అనే విద్యార్థి తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ జిల్లాస్థాయిలో జరిగిన సెలక్షన్లో ఎంపిక కావడం జరిగింది. ఇట్టి సెలక్షన్లో 24 పాఠశాలలు చెందిన విద్యార్థులు పాల్గొనగా 10 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయటం జరిగింది అట్టి విద్యార్థులకు జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులు వారితో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన విద్యార్థులు స్విట్జర్లాండ్ లోని జెనీవాలో గల ఐక్యరాజ్యసమితి లో పాల్గొనడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవ్ కుమార్ తెలియజేశారు ఈ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి కిరణ్ అర్థశాస్త్ర ఉపాధ్యాయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు మాదక ద్రవ్యాలు ముప్పు

### – ఈగల్ టీం ఏసిపి కె.సైదులు– మేడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ఓరియెంటేషన్




మేడిపల్లి,మార్చి11(ప్రజా దర్బార్) : మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించేందుకు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈగల్ టీం ఏసిపి కె. సైదులు తెలిపారు.మేడిపల్లి మండలంలోని జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థుల కోసం మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధకంపై జిల్లా స్థాయి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్య ప్రసాద్ కోర్స్ కోఆర్డినేటర్గా వ్యవహరించారు.హేమలత జీసీడీఓగా,జి.విజయలక్ష్మి ఆర్పీగా బాధ్యతలు నిర్వర్తించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఈగల్ టీం ఏసిపి కె.సైదులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు,వాటి వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై కలిగే ప్రభావం గురించి వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమంలో జిల్లాలోని 20 పాఠశాలల నుండి ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి నివారణ మార్గాలు సమాజంలో వాటిని నిర్మూలించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెంపొందించి సమాజంలో వాటి నివారణకు కృషి చేయాలని అధికారులు సూచించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

చేవెళ్ల,మార్చి 11 (ప్రజాదర్బార్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజా పాలన--ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని 8వ వార్డు కౌన్సిలర్ దావల్ గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడాలని ప్రజలకు సూచించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# స్త్రీలు పూజింపబడిన చోట మాత్రమే దేవతలు ఉంటారు

## పతి ఒక్కరిలోనూ తల్లిని చూసే సంప్రదాయం మనది.

నత్తుపల్లి,మార్చి 11,ప్రజాదర్బార్ న్యూస్ పూర్వకాలము నుంచి ప్రతిదానిలోనూ తల్లిని చూసే సంస్కృతి భారతీయ సంస్కృతి అని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి అంజయ్య అన్నారు.శ్రీ రామకృష్ణ – వికానంద భావ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నత్తుపల్లి డివిజన్ లోని విద్యార్థులకు"భారతీయ మహిళ "అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బుధవారం విజేతలకు బహుమతుల అందజేత కార్యక్రమంలో అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూమిని భూమాతగా.... అన్నాన్ని అన్నపూర్ణగా,దాహాన్ని ఇచ్చే నీటిని గంగమ్మగా, మనకు అన్ని రకాలుగా ఉపకారం చేసే గోవును గోమాతగా కొలిచే సంస్కృతి భారతీయ సంస్కృతి అని వివరించారు. ప్రపంచం ఎంత అభివృద్ధి చెందినా మహిళా సురక్షితంగా లేనిచో ఆ సమాజం వెనుకబడినట్లే అని పేర్కొన్నారు. స్త్రీలు పూజింపబడిన చోట మాత్రమే దేవతలు ఉంటారని అన్నారు. సేవా సమితి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల శ్రీనివాసరావు, గట్టే వాసు, నాయుడు వెంకటేశ్వరరావు , పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 2027 జనగణన నిర్వహణపై అధికారులకు శిక్షణ:జిల్లా కలెక్టర్



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 11.రాబోయే 2027 జనగణన (జవఅంబం-2027) నిర్వహణకు సంబంధించి అధికారులు సమర్థంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, విద్యాశాఖల అధికారులతో గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్‌తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండోదశలో జనాభా గణన ఉంటుందని,ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ మరియు అక్యురసీతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,సీపీఓ జవహర్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు,మాస్టర్ ట్రైనర్లు, హోబాలాల్,సరళ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఈఓఆర్డీఓ నాగరత్నం రెడ్డి కన్నుమూత..

చేవెళ్ల, మార్చి 11 (ప్రజాదర్బార్): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన, చేవెళ్ల మండల ప్రజాపరిషత్‌లో ఈఓఆర్డీఓగా పనిచేసిన నాగరత్నం రెడ్డి బుధవారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసిన నాగరత్నం రెడ్డి మరణవార్త స్థానిక ప్రజలను విషాదంలో ముంచెత్తింది.ఆయన మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు,స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.నాగరత్నం రెడ్డి గారి అంత్యక్రియలను ఈ నెల 13వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.పలువురు కుటుంబ సభ్యులు విదేశాల్లో ఉండడంతో వారు చేరుకునేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.అప్పటివరకు నాగరత్నం రెడ్డి పార్థివ దేహాన్ని హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రి మార్చురీలో ఉంచనున్నట్లు తెలిపారు.శుక్రవారం ఉదయం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వారి స్వగృహానికి పార్థివ దేహాన్ని తీసుకువచ్చి,అదే రోజు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.



# తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 11 : మోటకొండూరు మండల కేంద్రంలో నూతనంగా చేపట్టిన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భగా పనుల పురోగతిపై అధికారుల తో మాట్లాడుతూ నిర్మాణ పనుల నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భవన నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కార్యాలయ భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేవంతంగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయం పూర్తి అయితే మండలంలోని ప్రజలకు రెవిన్యూ సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. భవన నిర్మాణ పనులను నిర్ణీత గల లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో ఇందిర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూడవరోజు శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు



మేళ్లచెరువు మార్చి 11 ప్రజా దర్బార్‌మేళ్లచెరువు మండల కేంద్రంలోని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ప్రతిష్టించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు.మూడవ రోజు యజ్ఞావిధి ఆరాధన, శ్రీ సుదర్శన మహాపూజ, సహార్స కుంకుమార్చన, హనుమత్ వాహన సేవ, ఎదురుకోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామే శ్వరావు, శ్రీకుమారి దంపతులు, మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు, యన్ శ్రీనివా సరావు, అనురాధ దంపతులు, ఉద్యోగులు, కాలనీవా సులు, భక్తులు పాల్గొన్నారు

# గ్రామస్తుల మధ్య సమన్వయ లోపంతో ఉపాధికి దెబ్బ.

మహాదేవపూర్, ప్రజాదర్బార్ ,మార్చ్ 11, మండలంలో నిర్వహించబడుతున్న ఇసుక క్వారీల్లో "ఇసుక లేవలింగ్ తార్పాల్"" వేసే ఉపాధి మండల కేంద్ర వాసులకు గత 8 నుండి 10 సంవత్సరాలుగా ప్రతి కుటుంబానికి ఒక భరోసా కలిగిన ఉపాధి ఇసుక క్వారీలు ప్రారంభంతో నాలుగు వేల నుండి 6000 వరకు ఇసుక లెవలింగ్ ఉపాధితో ప్రతి కుటుంబానికి రోజువారి కూలి గా దక్కించుకోవడం జరుగుతుంది. సొంత ఊరిలో ప్రతి కుటుంబానికి ఒకటి లేదా రెండు రోజులు నెలల్లో అవకాశం రావడం, పేద బడుగు బలహీన వర్గాల తో పాటు వితంతు ఒంటరి ,మహిళలకు కూడా ఇసుక లెవలింగ్ టార్ఫాల్ అమర్చే ఉపాధి ఎంతో ఆసరాగా, ఆ కుటుంబాలకు అనేక సమస్యల నుండి బయటపడిస్తుంది. ఇదే క్రమంలో ఇసుక క్వారీల ప్రారంభం ప్రస్తుతం మండల కేంద్రంలో మూడు ఇసుక రీచ్ లు కొనసాగడం, మండల కేంద్రంలోని 35 కులాలకు సంబంధించి, 64 గ్రూపులుగా ఏర్పడి ఇసుక క్వారీల వద్ద లారీల్లో ఇసుక లేవలి టార్పాల్ అమర్చే, ఉపాధి ని పొందడం సాఫీగా జరుగుతున్న క్రమంలో, ఇసుక రీచులను కొన్ని గ్రూపులు భాగాలుగా చేసుకోవడం, గ్రూపుల మధ్య పంతాలకు వెళ్లి కొన్ని గ్రూపులు తమకి ఉపాధి కావాలని, మొండి పట్టుదల తో తమ పంతాలను నెగ్గించుకొనుటకు ప్రయత్నం చేయడం, గ్రామంలోని 64 గ్రూపుల మధ్య తమకే ఉపాధి కావాలని మొండి పట్టుదల గ్రామ ప్రజల మధ్య విభేదాలకు దారి తీయడం, నాలుగు రోజులుగా గ్రామానికి సంబంధించిన 64 గ్రూపుల సభ్యులు ఎవరు కూడా తార్పాల్ పనికి వెళ్లకపోవడం, గ్రామ ప్రజలతో పాటు నిరుపేద కూలి కుటుంబాలు, ఇతర ఒంటరి వితంతు మహిళలు ఉపాధి లేకపోవడంతో పంతాలు ఇబ్బందుల్లోకి నెట్టడం జరిగింది.

# గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## --గీత కార్మికులకు 170 కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. సత్యనారాయణ రావు.



భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మార్చి 11. గీత కార్మికులకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎంత కృషి చేస్తున్నాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు పేర్కొన్నారు.బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండలం ఎస్.ఎం.కొత్తపల్లి పరిధిలోని సోలిపేట తాళ్ల వద్ద బీసీ సంక్షేమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటమయ్య రక్షా కిట్ల పంపిణీ పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గౌడ్ సమాజానికి ఉపయోగపడేలా ఒక రూపాయి విలువైన పథకాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు. గీత కార్మికులు ప్రతిరోజూ సుమారు 15 నుండి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని తెలిపారు.వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ రక్షా కిట్లను అందజేస్తోందని చెప్పారు. పల్లెల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో తాటి, ఈత చెట్లను పెంచి తాటి వృత్తిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతేకాక కాటమయ్య రక్షణ కిట్లను దశలవారీగా అన్ని గ్రామాలలోని గీత కార్మికులకు ప్రభుత్వము అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాక ప్రభుత్వము కులవృత్తుల బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు అనంతరం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కంకటి రాజవీర్ గౌడ్ బీసీ సంక్షేమం శాఖ అధికారిణి ఇందిరా , ఎక్సైజ్ సీఐ రమ్యరెడ్డి ఎస్సై రబ్బాని భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ ,ఆర్.టి.ఐ సభ్యులు సుంకరి రామచంద్రయ్య, గౌడ సంఘం ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులు ఉమ్మగాని.తిరుపతి గౌడ్ శ్రీనివాస్,గట్టు రవీందర్ గౌడ్, సర్పంచ భగవాన్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రదీప్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 14 నుంచి 10వ తరగతి పరీక్షలు!


ప్రజా దర్బార్ డెస్క్ మార్చి 11తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడుదలయ్యాయి.మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్‌టికెట్లు పొందొచ్చు.విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించా రు. మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవు తున్నారు. వీరిలో రెగ్యుల ర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకు లాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవే ట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు.ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమేటిక్‌గా ఓపెన్ అవుతుంది.పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగు తాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షల్లో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టు కుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలలోని వసతులను పరిశీలించిన మండల విద్యాశా ఖాధికారి - ఉండేటి ఆనంద కుమార్

అన్నపురెడ్డిపల్లి, మార్చి 11 (ప్రజాదర్బార్)అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గల పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను ఈ రోజు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ బుధవారం సందర్శించారు. ముఖ్యంగా ఆయా పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులైన త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు మొదలుగు వాటి లభ్యతను పరిశీలించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి కార్యాలయములో సంభంధిత చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కుస్టో డియన్లకు మీటింగ్ పెట్టి తగు సూచనలు చేసారు.అన్నపురెడ్డిపల్లి మండలము నుండి మొత్తం 287 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 133 మంది, సాంఘిక గురుకుల బాలుర పాఠశాలలో 117 మంది, 37 మంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట విద్యార్థులు చంద్రుగొండ లోను పరీక్షలకు హాజరవుతారు అని తెలియజేశారు. పరీక్షలకు సంబంధించి ఆయా సెంటర్లలో అన్నిరకాల సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు ఉప్పల్ రెడ్డి, శంకర్ మహదేవన్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు చిట్టి మధు, మూర్తి, కస్టోడియన్లు వరప్రసాద్, వెంకటేశ్వర రావు, అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంగోతు వెంకటరశ్వర రావు, మండల విద్యా వనరుల శాఖ సిబ్బంది వెంకట రమణ, శిరీష, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ బురుజు స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం..!



హుస్నాబాద్ మార్చి 11 ప్రజాదర్బార్హుస్నాబాద్ పట్టణంలో కాకతీయ కాలంనాటి బురుజు అన్యాక్రాంతమయ్యే పరిస్థితి ఏర్పడిందని దీనిపై కొందరు కన్నేసి కబ్జాచేయాలని చూస్తున్నారని హుస్నాబాద్ బీజేపీ నాయకులు సీనియర్ జర్నలిస్టు వరియోగాల మురళీధర్ స్వామి ఆరోపించారు. హుస్నాబాద్ పట్టణంలో ఉన్న బురుజును పట్టణ ప్రజలు గడి మైసమ్మ గా కొలుస్తారని కాకతీయుల కాలం నుండి ఇక్కడే ఉందని ఇంతకుముందు బురుజు చుట్టూ విశాలమైన స్థలం ఉండేదని కానీ రాను రాను ఆ స్థలం లేకుండా పోయిందని ఇప్పుడు చుట్టూ కొద్దిగా స్థలం ఉంది ఆ స్థలం కూడా కొందరు వారిదే అంటూ ముందు వాకిలిని త్రవ్వి కొలిచే భక్తులకు దారి లేకుండా చేసేస్తున్నారని ఆరోపించారు ఆనాడు పట్టణంలో దొరసాని బావిని కూడా మాయం చేశారు. ఇప్పుడు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన బురుజును కూడా కనుమరుగు చేసే పరిస్థితి చేస్తున్నారని మురళీధర్ స్వామి ఆరోపించారు దీనిపై స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని వెంటనే పరిష్కారం చూపాలని ఆయన కోరారు .

# సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా రామవరం గ్రామం ఎంపీక..!

హుస్నాబాద్ మార్చి 11 ప్రజాదర్బార్హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట మండలంలో గల రామవరం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు స్థానిక ఎమ్మెల్యే రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని రామవరం గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మ శ్రీశైలం మాట్లాడుతూ మండలంలో మా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలువడం జరిగింది. గ్రామంలోని అన్ని ఇండ్ల పైన ద్ర ప్రవీణ్ రైతు ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ ఉప సర్పంచ్ లింగాల కనకయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, ఎండి బషర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

# ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం

## - రెండు దశల్లో జనగణన-కలెక్టర్ గరిమ అగ్రవాల్

## -జనగణన 2027పై చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, మార్చి – 11, ప్రజాదర్బార్ ప్రతినిధి : జనగణన – 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై లిసెన్సెస్ ఫర్ వెల్ఫేర్‌లి పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి




ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

# రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి,మార్చి11:(ప్రజాదర్బార్): 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ,99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని,సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం,పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు.ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు.గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని,గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ,రైతు భరోసా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,నూతన రేషన్ కార్డులు జారీ,సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు.రాబోయే బడ్జెట్లో పంచాయతీ,మున్సిపాలిటీలకు,ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు.ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు.ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా బాధ్యతతో తమ విధులు నిర్వహించాలన్నారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు,దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి తెలిపారు. సర్పంచ్,మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పథకాల అమలు తీరు,లబ్దిదారుల ఎంపిక,ప్రభుత్వ పని తీరు లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలని అన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని,ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన గత 2 సంవత్సరాల కాలంలో గత పాలకులు ఖజానా ఖాళీ చేసినప్పటికీ ప్రభుత్వ సిబ్బందిని ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేస్తూ అద్భుతమైన పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు గత పాలకులు అనేక వంకలు పెట్టి కోతలు విధించే వారని ఎమ్మెల్యే విమర్శించారు.రైతు పక్షపాతిగా ప్రస్తుత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భీమా,రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు,రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి పథకాల వల్ల పేదలు నెలకు వేల రూపాయలు ఆధా చేస్తున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు చొరువ చూపాలన్నారు.ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా




రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని,ఎక్కడా కక్షా పూరితంగా వ్యవహరించడం లేదని, అందరిని కలుపుకొని ముందుకు పోవాలని అన్నారు.అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు అధికంగా పనికి వచ్చే పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని,రోడ్లు,డ్రైనీజీ నిర్మాణం,ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ,చెట్ల పెంపకం పై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు,సర్పంచులు,సంబంధిత జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్




లిలి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజులు రెడ్డి తో కలిసి బుధవారం జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పబ్లిక్ టాయిలెట్లను సందర్శించి టాయిలెట్ నిర్వహణపై ఇబ్బందికి సూచనలు చేశారు. మహబూబ్నగర్ పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. తర్వాత నగర పాలక సంస్థ 20,21 డివిజన్ లలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమా లలో పాల్గొన్నారు. డివిజన్ 11 లో సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్లీజ్ ఫర్ ఉమెన్( అమృత మిత్ర) కార్యక్రమంలో భాగంగా మేయర్ జీ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కమిషనర్ రామానుజుల రెడ్డి, ఫుడ్ సెక్యూరిటీ సేఫ్టీ ఆఫీసర్ తో కలిసి హోటల్లు రెస్టారెంట్లు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా హోటల్ లలో కిచెన్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్పొరేటర్లు, కళాశాల విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, ఎన్. సీ.సీ. క్యాడెట్లు,విద్యార్థులు, సీనియర్, సిటిజన్ లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా-ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




(ప్రజాదర్బార్ /మహబూబ్ నగర్) ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాం తనిఖీ చేశారు. కలెక్టర్ తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాములను త్రైమాసిక తనిఖీ లో భాగంగా తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు ఈవీఎం గోదాములను తనిఖీ చేసి దానికి సంబంధించిన నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల భద్రత విషయంలో అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గాడులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ గదలను ఇతర పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ సీఈవో, రాష్ట్ర ఈవీఎం నోడల్ ఆఫీసర్ బి.హరి సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, ఆర్ డి ఓ నవీన్, ఎన్నికల డి టి జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్టీ బాలికల హాస్టల్ సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం

వెల్దండ మర్చి 11 (ప్రజాదర్బార్ ):మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల హాస్టల్లో నెలకొన్న పలు సమస్యలను నెలకొన్నాయని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. సర్పంచ్ ఇచ్చిన సమాచారంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మండల గిరిజన గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, తాగునీరు, ఆహారం, పరిశుభ్రత, వసతి తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. విద్యార్థినుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించినట్లు,హాస్టల్లో ఉన్న లోపాలను వెంటనే సరిచేసి విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన అధికారులు

నాచారం, మార్చి 11 (ప్రజాదర్బార్) నాచారం డివిజన్ భవాని నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ జమండలి అధికారులతో కలసి పరిశీలించారు. సుమారు 6 నెలల క్రితం నాచారం డివిజన్ కార్పొరేటర్ గా శాంతి సాయిజెన్ శేఖర్ ఉన్న సమయంలో సుమారు 42 లక్షల రూపాయలు భవాని నగర్ లో భూగర్భతనేజి నిర్మాణం కొరకు విధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన పనులు ఒక్కొక్కటిగా చేస్తూ రావడం జరిగింది చివరగా భవాని నగర్ వీధి నెంబర్ 4, 5 లలో కొన్ని అనివార్య కారణాలవల్ల పనులు ప్రారంభించడం లేట్ అయింది. దీనికి సంబంధించిన సమస్యలను స్థానిక భవాని నగర్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తో అలాగే జలమండలి డీజీఎం వేణుగోపాల్ మరియు మేనేజర్ రోహిత్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యను పరిష్కరించడం జరిగింది. తక్షణమే పనులు ప్రారంభించాలని తొందరలోనే పూర్తి చేస్తే ఇప్పటికే 55 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయి ఉన్నాయని డ్రైనేజీ నిర్మాణం పూర్తి కాగానే రోడ్లు వేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సురేందర్, ఆనంద్, వాసు మరియు సివరెజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

జిన్నారం, మార్చి 11 (ప్రజాదర్బార్):బొల్లారం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల జిల్లా, డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చెందడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇస్రో మిషన్ వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెడ్మాస్టర్ మంగీలాల్ ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు జాతీయ నాయకుల చరిత్రను ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలి

## విజయవంతంగా నిర్వహించబడిన మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం






(ప్రజాదర్బార్/ మహబూబునగర్) విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ కృత పేర్కొన్నారు. బుధవారం మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులలో అంతర్జాతీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి చేయడం లక్ష్యంగా విద్య శాఖ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం( ఎం యు ఎన్) ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ప్రపంచ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు. వాతావరణ మార్పు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకో వడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ రాజనీతిలో ఉపయోగించే చర్చా విధానాలు అలాగే నిర్ణయ ప్రక్రియల గురించి విలువైన అనుభవాన్ని పొందుతారని తెలిపా రు. జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి నాయకులుగా ఎదగాలని సూచిం చారు. అలాగే అకాడమిక్ మానిటరింగ్ అధికారి డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు ప్రపంచ సమస్యల పైన పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.జి సి డి ఓ అస్రా ఖాద్రి, సాంఘిక శాస్త్ర ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ప్రసంగపాణి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్, పాండురంగ, బాలవర్ధన్ రెడ్డి ,వెంకటయ్య జుర్రు నారాయణ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు కొనసాగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



బుధవారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధుల తో ప్రజల భాగస్వామ్యంతో ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం క్లోరినేషన్ చేయడం, పనికిరాని వాడుకలో లేని ఓపెన్ వెల్, అలాగే బోరు వెళ్ళను మూసివేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 16 మండలాలలో 423 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 1202 ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులు ఉండగా అందులో ఆరవ రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 11 59 ట్యాంకులను చివరపరిచారు. జిల్లాలో మొత్తంలో రెండు పనికిరాని బాబులను గుర్తించగా వాటిని పూడ్చి వేశారు. అలాగే వాడుకోలో లేని ఒక బోర్వెల్ ను గుర్తించి మూసివేశారు. మండలాల వారీగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. అడ్డాకుల మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో మొత్తం 46 ఓహెచ్ఎస్ ఆర్ ట్యాంకులను గుర్తించి శుభ్రపరిచారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో మొత్తం 122 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 119 ట్యాంకులను శుభ్రపరిచారు. భూత్పూర్ మండలంలోని 19 గ్రామపంచాయతీలలో 60 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉన్నాయి అందులో అన్నింటిని శుభ్రపరిచారు. చిన్నచింతకుంట మండలంలో అమ్మాపూర్ గ్రామపంచాయతీలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కురుమూర్తి గ్రామపంచాయతీలో కూడా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును శుభ్రపరిచారు. దేవరకద్ర మండలంలోని 18 గ్రామపంచాయతీలలో మొత్తం 41 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 40 ట్యాంకులను శుభ్రపరిచారు. గండీడ్ మండలంలోని 27 గ్రామపంచాయతీలలో మొత్తం 56 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా అందులో 53 ట్యాంకులను శుభ్రపరిచారు. హన్వాడ మండలంలో 35 గ్రామపంచాయతీ లలో 111 హెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 104 ట్యాంకులను శుభ్రపరిచారు. వాడుకలో లేని ఒక బోరు బావిని మూసివేశారు. జడ్చర్ల మండలంలోని 45 గ్రామపంచాయతీలలో మొత్తం 108 ఓహెచ్ ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 106 ట్యాంకులను శుభ్రపరిచారు. కోయిలకొండ మండలంలోని 44 గ్రామపంచాయతీలలో 148 ఓహెచ్ఈఎస్ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 128 ట్యాంకులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా గార్లపాడు గ్రామంలో పైప్ లైన్ లీకేజీ మరమ్మతులను ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో చేశారు. కౌకుంట్ల మండలంలోని 12 గ్రామపంచాయతీలలో 21 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా అన్నింటిని శుభ్రపరిచారు. మహబూబ్ నగర్ మండలంలో మాచన్పల్లి గ్రామపంచాయతీ లో నీటి ట్యాంక్ శుభ్రపరుచే కార్యక్రమంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మణికొండ గ్రామపంచాయతీలో కూడా నీటి ట్యాంక్ శుభ్ర పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. మిడ్జిల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో మొత్తం 60 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 59 ట్యాంకులను శుభ్రపరిచారు. మహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామపంచాయతీలలో 63 ఓహెచ్ఆర్ ట్యాంకులు ఉండగా అన్నిటిని శుభ్రపరిచారు. మూసాపేట మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో 40 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా అన్నింటిని శుభ్రపరిచారు. రాజాపూర్ మండలంలోని 24 గ్రామపంచాయతీలలో మొత్తం 83 ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులు ఉండగా 76 ట్యాంకులను శుభ్రపరిచారు. నవాబుపేట మండలంలో 42 గ్రామపంచాయతీలలో 114 ఓహెచ్చిఎస్ఆర్ ట్యాంకులు ఉన్నాయి అన్నిటిని శుభ్రపరిచారు.







# భూత్పూర్ నిసిపాలిటీలో ఆరవ రోజు" ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాలు

## "విమెన్ ఫర్ ట్రీస్ " పేరుతో వృక్షార్పణ కార్యక్రమం నిర్వహణ





(ప్రజాదర్బార్/ మహబూబునగర్) 99 రోజుల ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భూత్పూర్ మునిసిపాలిటీలో బుధవారం ఆరవ రోజు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. పచ్చదనాన్ని ప్రోత్సహించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలు మున్సిపల్ సిబ్బంది కలిసి "విమెన్ ఫర్ ట్రీస్" కార్యక్రమం పేరుతో వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రజల్లో అవగాహన కల్పించారు. అలాగే సురక్షిత మంచినీటిని ప్రజలకు అందించాలని ఉద్దేశంతో "అమృత్ మిత్ర" పథకం కింద నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. నీటి నవనాలను సేకరించి వాటి నాణ్యతను పరిశీలించారు. మరుగుదొడ్లను కూడా పరిశీలించారు. శుభ్రత నిర్వాహనకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా పాటించబడుతున్నాయా అనే విషయాన్ని అధికారులు తనిఖీ చేశారు. హోటల్లు రెస్టారెంట్లలో పరిశుభ్రత శానిటేషన్ ప్రమాణాలను పరిశీలించారు. ఆహార భద్రత, పరిశుభ్రత విషయంలో యజమానులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు చూపించారు.

## పోతుగల్ గ్రామంలో 99 రోజుల ప్రణాళిక పనుల పరిశీలన

షాబాద్ మార్చి11 (ప్రజా దర్బార్):-పోతుగల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పనులను అధికారులు పరిశీలించారు. గురువారం చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ , షాబాద్ తహసీల్దార్ అన్వర్ , ఎంపిడిఓ అపర్ణ, పంచాయతీ అధికారి ఎంపీఓ గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులు, వర్షపు నీటి సంరక్షణ కోసం తవ్వుతున్న ఇంకుడు గుంతలు, అలాగే పేదలకు గృహవసతి కల్పించే లక్ష్యంతో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో పాటు వేగంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు.

# పొగాకురహిత సమాజ నిర్మాణంలో మీడియాది కీలకపాత్ర

### - ధూమపాన దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి

### - 'నో స్మోకింగ్ డే'పై వర్క్‌షాప్‌లో వక్తలు - పీఐబీ ఆధ్వర్యంలో మీడియాకు వర్క్‌షాప్




ప్రజాధర్బార్ 11 మార్చ్ సికింద్రాబాద్ ధూమపానం వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. 'నో స్మోకింగ్ డే'(ప్రతి ఏడాది మార్చి రెండో బుధవారం) సందర్భంగా బుధవారం కవాడిగూడలో పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ).. వార్త(మీడియా వర్క్‌షాప్) కార్యక్రమం నిర్వహించింది. ధూమపానం వల్ల నష్టాలు, నో స్మోకింగ్ డే ప్రాముఖ్యత, ధూమపాన నివారణలో మీడియా పాత్ర వంటి అంశాలపై పీఐబీ-హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌టీఈపీ) ఐఈసీ అధికారి శ్రీ ఎస్,జితేంద్ర హాజరై ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ మాట్లాడుతూ... ధూమపానం, పొగాకు వినియో గం వల్ల క్షయ సహా అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుందని, శరీరంలోని కీలక అవయవాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. క్షయ వ్యాధికి పొగాకు వినియోగం ఆజ్యం పోస్తోందని, క్షయ బాధితుల్లో 8 శాతం మంది పొగాకు అలవాటు ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయని గుర్తుచేశారు. ధూమపానం, మద్యపానం, అతిగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోయి, త్వరగా వ్యాధుల బారిన పడతారని తెలిపారు. పొగాకు వ్యసనాన్ని మానుకోవాలనుకునే వారు నేషనల్ టొబాకో క్విట్‌లైన్ సర్వీసు టోల్ ఫ్రీ నెంబరు 1800 112 356కు ఫోన్ చేసి, సలహాలు పొందొచ్చని సూచించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఈపీ) ఐఈసీ అధికారి శ్రీ ఎస్.జితేంద్ర మాట్లాడుతూ... ధూమపానం, పొగాకు ఉత్పత్తుల విని యోగం సమాజానికే నష్టమని అన్నారు. ధూమ పానం చేసే వారి ఆరోగ్యానికి ఎంత నష్టమో, ఆ పొగను పీల్చే ఇతరుల ఆరోగ్యానికి కూడా అంతే నష్టమని పేర్కొన్నారు. పొగాకు వాడేవారిలో క్షయవ్యాధి ముప్పు కూడా ఎక్కువ అని అన్నారు. క్షయవ్యాధి పట్ల సమా జంలో ఉన్న దురభిప్రాయం, వ్యాపిస్తున్న తప్పుడు సమాచారాన్ని తగ్గించేందుకు మీడియా కృషి చేయాలని కోరారు. పీఐబీ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ మాట్లాడుతూ... పొగాకు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని, వినియోగంలో రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. పొగాకు వ్యసనాన్ని నియంత్రణ కార్యక్రమం(ఎన్‌టీసీపీ) చేపట్టిందని, సీఓటీపీ చట్టం చేసిందని గుర్తుచేశారు. ధూమపానం వంటి వ్యసనాలను నివారించడానికి ప్రజాభాగస్వామ్యం కీలకమని, ఇందుకోసం అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని కోరారు. పీఐబీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ... చైనా తర్వాత ధూమపానం చేసే వారు భారత్‌లోనే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో 28% మంది ధూమపానం చేస్తుండగా, పరోక్ష ధూమపాన ప్రభావం 42% మందిపై ఉంటోందని గణాంకాలు చెప్తున్నాయని అన్నారు. ధూమపానం, పొగాకు వినియోగం భవిష్యత్తుకు ప్రమాదంగా మారుతోందని అన్నారు. వీటి నివారణకు కేంద్రం నషా ముక్త్ భారత్ చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పొగాకు నిర్మూలన స్వచ్ఛంద కార్యకర్త, టొబాకో కంట్రోల్ హీరో అవార్డుగ్రహిత మాచన రఘునందన్ మాట్లాడుతూ... ధూమపానం నిర్మూలనలో సమాజంలోకి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించవద్దని కోరారు.

## వృద్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా పెన్షన్ పంపిణీ

జిన్నారం (గుమ్మడిదల), మార్చి 11 (ప్రజాదర్బార్):వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడకుండా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో ఇప్పటివరకు పెన్షన్లు పోస్టాఫీస్ కార్యాలయం ద్వారా పంపిణీ చేయబడుతున్నాయి. అయితే అక్కడ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సరైన వసతులు లేకపోవడంతో ఎండైనా, వర్షమైనా నిలబడి పెన్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని మహిళా సంఘం కార్యాలయంలోనే పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని చైర్మన్ తెలిపారు.బుధవారం వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరికీ సౌకర్యవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, కత్తుల రమేష్, మేడిపల్లి మురళి, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, హుస్సేన్, సారెడ్డి వెంకట్రాం రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మద్ది శేఖర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, మహిళా సంఘాల సభ్యులు, నిర్వాహకులు మరియు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలు వెళ్లే వారికోసం ప్రత్యేక "భారత్ గౌరవ టూరిస్ట్ రైళ్లను" అందుబాటులోకి తెచ్చిన రైల్వే శాఖ

## - ఏప్రిల్ 28 నుంచి జూన్ 12వ తేదీ వరకు నాలుగు ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులోకి

(ప్రజాదర్బార్/మహబూబునగర్) తీర్థయాత్రలు వెళ్లే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక " భారత్ గౌరవ టూరిస్ట్ రైళ్లను" అందుబాటులోకి తీసుకువచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్ 12వ తేదీలలో నాలుగు ప్రత్యేకలను భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా హైదరాబాదు నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ.ఆర్.సి.టి.సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్యాకేజీ వివరాలు ఇలా ఉన్నాయి. (1) అయోధ్య-కాశి: వైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర( ఎస్.సి.జెడ్.బి.జి 56): పూరి కోణార్క- వైద్యనాథ్ ధామ్- వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర ఏప్రిల్ 28వ తేదీ నా ప్రారంభమై మే 7వ తేదీన వరకు ఉంటుంది. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టిక్కెట్లు ధర 16,700 రూపాయలు, 3 ఏసి చార్జీ 26,100 రూపాయలు, 2 ఏసి చార్జీ 34,100 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కాజీపేట వరంగల్ ఖమ్మం విజయవాడ గుడివాడ భీమవరం తణుకు నిడదవోలు రాజమండ్రి సామర్లకోట తుని దువ్వాడ పెందుర్తి విజయనగరం మీదుగా వెళుతుంది. సౌకర్యాలు: రైలు బస్సు హోటల్ అన్ని భోజనాలు( ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం), (2) హరిద్వార్- మాత వైష్ణో దేవి- రిషికేష్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రారంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టిక్కెట్టు 16,500 రూపాయలు, 3 ఏసి 25,700 రూపాయలు, 2 ఏసి 33,400 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుండి ప్రారంభమై భువనగిరి జనగాం కాజీపేట పెద్దపల్లి మంచిర్యాల బెల్లంపల్లి సిర్పూర్ కాగజ్నగర్ బలార్షా వార్త అండ్ నాగపూర్ మీదుగా వెళుతుంది.

నోట్:- ఈ సౌకర్యాలు అన్ని టూర్ రైల్ ప్యాకేజీకి వర్తిస్తాయి) (3) అరుణాచలం చిదంబరంతో దివ్యదక్షిణ యాత్ర( ఎస్. సి.జెడ్.బి.జి 58) తిరువన్నామలై( అరుణాచలం) - రామేశ్వరం- మధురై- కన్యాకుమారి- తిరుచ్చి- తంజావూరు - చిదంబరం. ఈ యాత్ర మే 24వ తేదీన ప్రారంభమై మే 31వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టిక్కెట్టు 14,500 రూపాయలు, 3 ఏసీ 21,700 రూపాయలు, 2 ఏసి 27,900 రూపాయలు ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుండి ప్రారంభమై జనగామ కాజీపేట వరంగల్ మహబూబాబాద్ ఖమ్మం మధిర విజయవాడ తెనాలి ఒంగోలు, నెల్లూరు గూడూరు రేణిగుంట మీదుగా వెళుతుంది. (4) వైద్యనాథ్ ధామ్ తో అయోధ్య కాశీ పుణ్యక్షేత్ర యాత్ర-యమునా నది పుష్కరాలు ప్రత్యేకం:( ఎస్. సి.జెడ్.బి.జి 59) : పూరి కోణార్క వైద్యనాథ వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. యాత్ర సికింద్రాబాద్ లో ప్రారంభమై కాజీపేట వరంగల్ ఖమ్మం విజయవాడ గుడివాడ భీమవరం టౌన్ తనుకు నిడదవోలు రాజమండ్రి సామర్లకోట తుని దువ్వాడ పెందుర్తి విజయనగరం మీదుగా వెళుతుంది. వివరాలకు 9701360701, 9281030733,92 81030734,92810307 44, 92810307 59 నెంబర్లకు సంప్రదించాలని అలాగే మరిన్ని వివరాలకుwww.irctctourism.com వెబ్సైట్ని సంప్రదించాలని తెలిపారు.



- వేసవికాలం హైదరాబాదు నుంచి
ప్రత్యేక విమాన ప్యాకేజీలు:

1) కాశ్మీర్: 5 రాత్రులు/6 రోజులు( ఏప్రిల్ 3,10,14,23) టికెట్టు ధర 42,590/- రూపాయలు
2) కాశి- అయోధ్య:6 రాత్రులు/7 రోజులు( ఏప్రిల్ 2) టికెట్టు ధర 35,550 రూపాయలు.
3) గుజరాత్:7 రాత్రులు/8 రోజులు( ఏప్రిల్ 3) టికెట్టు ధర 35,600 రూపాయలు.
4) కర్ణాటక: 5 రాత్రులు/6 రోజులు( ఏప్రిల్ 11) టికెట్ ధర 34,900.
5) హరిద్వార్ - రిషికేష్:5 రాత్రులు/6 రోజులు( ఏప్రిల్ 18): టికెట్ ధర 36వేల రూపాయలు. 6) చారుదాం:10 రాత్రులు/11 రోజులు( మే 18): టిక్కెట్ ధర 74,430 రూపాయలు.
7) లడక్: 6రాత్రులు/7 రోజులు:( మే 10) : టిక్కెట్టు ధర 61,880/- రూపాయలు.
8) అండమాన్:5 రాత్రులు/6 రోజులు( ఏప్రిల్ 21) టికెట్ ధర 46,950 రూపాయలు.

## సింగరాయపేట్ ప్రాథమిక పాఠశాలలో ప్లే కమ్ రీడింగ్ కార్నర్ గది ప్రారంభం

జన్నారం, మార్చి 11 (ప్రజాదర్బార్)జన్నారం మండలంలోని సింగరాయపేట్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్లే కమ్ రీడింగ్ కార్నర్ గదిని తపాలాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం దుంపల తిరుపతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులలో చదవాలనే అలవాటు పెంపొందించేందుకు రీడింగ్ రూమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ గదిని సద్వినియోగం చేసుకొని తమ విద్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి రవి, గ్రామ సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు శిరీష, పద్మ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# 'పిల్లలు పుస్తకాల్ని ఇష్టపడి చదవాలి'



కాల్వశ్రీరాంపూర్,మార్చి11(ప్రజాదర్బార్):పాఠశాల పిల్లలు తమ పుస్తకాలను ఇష్టపడి చదవాలని,అప్పుడే వారికి చదువు బాగా వస్తుందని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ కోరారు.బుధవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ప్రార్థన సమయానికంటే ముందే అక్కడికి చేరుకొని,పిల్లలతో ముచ్చటించారు.పాఠశాల పిల్లల చేత పాఠ్యపుస్తకాలను చదివించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అయిదో తరగతి పిల్లలకు తెలుగు వ్యాకరణాంశాలను బోధిస్తుండగా,ఎంఈఓ అతని బోధన శైలిని పరిశీలించారు.వివిధ రకాల వ్యాకరణ ప్రక్రియలను పిల్లలకు చక్కగా బోధిస్తున్న ఈర్ల సమ్మయ్యను ఆయన అభినందించారు.ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు చక్కని బోధనను అందిస్తూ,వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నారని, ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు.సకల సౌకర్యాలతో పాటు చక్కని బోధననందిస్తున్న ఊషన్నపల్లి పాఠశాలలోనే పిల్లలందరినీ చేర్పించాలని ఎంఈఓ తల్లిదండ్రుల్ని కోరారు.అనంతరం ప్రీ ప్రైమరీ తరగతికి వెళ్లి,పిల్లల్ని పలు ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబట్టారు.పిల్లల చేత పాఠ్యాంశాలను చదివించారు.మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.వారికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎంఈఓ మహేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,ఉపాధ్యాయునులు మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి,విద్యార్థినీ,విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# ఘనంగా జరుపుకున్న దక్షిణ మధ్య రైల్వే

### సికింద్రాబాద్ రైల్ నిలయం లోని ఆడిటోరియంలో ఘనంగా మహిళా దినోత్సవం-
### ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ





(ప్రజాదర్బార్/హైదరాబాద్) దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 11,2026( బుధవారం) నాడు ఘనంగా జరుపుకున్నారు. సికింద్రాబాద్ లోని రైలు నిలయం ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ మాధవి, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ కటి, వివిధ విభాగాల ప్రధానాధిపతులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే మిక్స్ హై స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, రైల్వే మిక్స్ విద్యార్థుల స్కిట్, మహిళా ఉద్యోగుల నృత్య ప్రదర్శనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ 2025 26 సంవత్సరానికి గాను వివిధ విభాగాలలోని ఉత్తమ మహిళా ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు.

వ్యాసరచన వక్రీత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శివ మాట్లాడుతూ ఈ సంవత్సరం నేపథ్యం" గివ్ టు గెయిన్" అని సాధికారతకు కీలకమైన విద్య ద్వారా లాభం పొందడానికి ఉత్తమ మార్గం అని ఆయనను చెప్పారు. మహిళా సాధికారత రంగా సమానత్వం అలాగే సమన్యాయం మధ్య వ్యత్యాసాన్ని ఆయన వివరించారు. సమానత్వం అంటే ఆడ మగ వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన హక్కులు అవకాశాలు అలాగే చికిత్స అందించడం అని ఆయన వివరించారు. అయితే సమన్యాయం అంటే నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి వనరులు అలాగే మద్దతును అందించే ప్రక్రియ, న్యాయమైన ఫలితాలను అందించడం అని జీఎం వివరించారు. మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో మా మనం చాలా సాధించాం అలాగే సఫలీకృతమయ్యామని ఇంకా సౌకర్యాలు బాగా పెంచాలని కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లోని ఐదు కీలకమైన విభాగాలు ఆపరేటింగ్ కమర్షియల్ సెక్యూరిటీ ఫైనాన్స్ మెడికల్ అండ్ గుంటూరు డివిజన్లను సమర్థవంతమైన మహిళ అధికారులు నడిపించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. సిద్ధార్థ కటి స్వాగత ఉపన్యాసంలో దక్షిణ మధ్య రైల్వేకు మహిళా ఉద్యోగులు నిజమైన గర్వకారణం అని వారు అన్ని రంగాలలోనూ నిజాయితీ అలాగే అంకితభావంతో రాణిస్తున్నారని అన్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో దాదాపు 8 వేల మంది మహిళా ఉద్యోగులు పనిచేస్తున్నారని అలాగే లోకో పైలట్లు ట్రాక్ మైంటైన్లు రైలు మేనేజర్లు వంటి సున్నితమైన అలాగే కష్టతనమైన ఉద్యోగాలను నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు. మహిళలు తమ కుటుంబాలు ఇల్లు అలాగే వృత్తిని సమర్థవంతంగా సమన్వయం చేస్తూ గొప్ప విజయాన్ని సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు ఏవైనా కార్యాలయ ఫిర్యాదులను నమోదు చేసుకోవడానికి " షీ పోర్టల్ – అలాగే "షైన్ యాప్" వంటి వివిధ సౌకర్యాలు కల్పించబడ్డాయని తెలియజేశారు. పని ప్రదేశాలలో మహిళా సహోదయోగి సురక్షితంగా అలాగే సంతోషంగా ఉండే వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. దక్షిణ మధ్య రైల్వే సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ మాధవి ,ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ కే పద్మజ, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్స్ సలహాదారు హేమా సునీత, ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల రాజారాం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇది పాండే, గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సురేష్ నా సేమ్ కూడా సమావేశంలో ప్రసంగించారు. మహిళలు తమ ఆరోగ్యం ఆర్థిక స్థిరత్వం కోసం పెట్టుబడి పెట్టాలని ఎప్పుడూ వదులుకోదని తమ కోసం తాము మాట్లాడాలని, భయపడవద్దని ప్రోత్సహించారు,

## రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డికి

# ఉప్పల్ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

### ఎంపీ వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

(ప్రజాదర్బార్ /ఉప్పల్) ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు సీనియర్ కాంగ్రెస్ నేత వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వేం నరేందర్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప్పల్ మాది కార్పొరేటర్ మందుమూల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా, చన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, తెలకల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, తుమ్మల దేవి రెడ్డి, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

